క్లుప్తంగా

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో 'హంగర్ ఫ్రీ వరల్డ్'



మాట్లాడుతున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దుకాణంలో 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్టోర్ హెడ్ సమీర్ పాల్గొని మాట్లాడారు. ఆకలి, విద్య, గూడు లేని పేదవారి గురించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూ.310కోట్లతో దేశ వ్యాప్తంగా 20కి పైగా రాష్ట్రాల్లో ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, ఇలియాస్, ఎండీ. షోయబ్, రవినాయక్, సంపత్ పాల్గొన్నారు.

సబ్సిడీపై అందుబాటులో జనుము, జీలుగ విత్తనాలు

చింతపల్లి : మండలంలోని రైతులకు జనుము, జీలుగ విత్తనాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రావణకుమారి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడారు. పచ్చిరొట్ట విత్తనాలు వేయడంతో భూమి సారం పెరిగి పంట దిగుబడులు వస్తాయన్నారు. పచ్చిరొట్ట ఎరువులు జనుము, జీలుగ విత్తనాలు 50శాతం సబ్సిడీపై చింతపల్లి సొసైటీలో అందుబాటులో ఉన్నాయని, జీలుగ విత్తనాలు 30కేజీల బ్యాగు సబ్సిడీ పోను రూ.2137, జనుము విత్తనాలు 40కేజీల బ్యాగు సబ్సిడీ పోను రూ.2055 అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలతో రైతువేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేసి తీసుకెళ్లాలని కోరారు.

వెంకయ్య జీవితం ఆదర్శం



వెంకయ్య స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

త్రిపురారం : మండలంలోని బెజ్జికల్ గ్రామ మాజీ సర్పంచ్ దివంగత నేత బిట్టు వెంకయ్య రాజకీయ జీవితం ఆదర్శమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం వెంకయ్య 34వ వర్ధంతిని గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అనుముల వెంకట్‌రెడ్డి, ఆలంపల్లి జానయ్య, వేణు, అమరేందర్‌రెడ్డి, వీరయ్య, వెంకట్‌రెడ్డి, జానకిరాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు ప్రకటించాకే ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ : ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ప్రకటించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో భాస్కరాచారి, పున్న వెంకటేష్, వీరయ్య, జయలక్ష్మి, శ్రీను, చంద్రమౌళి, లక్ష్మణ్, ఖదీర్, దశరథగౌడ్, మధు తదితరులు ఉన్నారు.

బీజేపీ వన్‌టౌన్ ఉపాధ్యక్షుడిగా మోదాల అశోక్‌యాదవ్



అశోక్‌యాదవ్

మిర్యాలగూడ టౌన్ : పట్టణ వన్‌టౌన్ బీజేపీ ఉపాధ్యక్షుడిగా మోదాల అశోక్ యాదవ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వన్‌టౌన్ అధ్యక్షుడు బంటు గిరి ఆయనకు గురువారం నియామక పత్రం అందజేశారు.

పోలీసులను సస్పెండ్ చేయాలి

హాలియా : ఏపీలోని తెనాలిలో ఐతానగర్ దళిత యువకులను చితకబాది అమానుషంగా ప్రవర్తించిన తెనాలి పోలీసులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఆంధ్ర ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. సంఘటనపై సమగ్ర విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవసాయ పనులు ముమ్మరం



వ్యవసాయ భూమిలో పత్తి కట్టెను తొలగిస్తున్న కూలీలు



పత్తి కట్టెను తగులబెడుతున్న రైతు





పెంటమట్టిని ట్రాక్టర్లలోకి ఎత్తి, భూమిలో చల్లుతున్న కూలీలు



దుక్కి దున్నుతున్న రైతులు

పెద్దవూర : రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడం, వర్షాలు కురుస్తుండడంతో రైతులు వానాకాలం వ్యవసాయ సాగు పనులు ముమ్మరం చేశారు. దీంతో రైతాంగం వేసవిదుక్కులు దున్నడం, పొలాల్లోకి పెంట తోలకం, చెత్తను ఏరడం, పత్తి కట్టెను తొలగించడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. గత నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షానికి భూములు కొంతమేర పదును కావడంతో దుక్కులు దున్నడం ప్రారంభించారు. మిరప సాగు చేసే రైతులు నర్సరీలలో మొక్కలను పెంచుతున్నారు. ఈ సారి రైతులు వానాకాలం సాగుకపై కోటి ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలు కొనుగోలు చేసుకుని విత్తడానికి సిద్ధమవుతున్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ: నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రైతువేదికలో జిల్లాలోని ఎరువులు, విత్తన దుకాణాల డీలర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు నష్టం చేకూర్చేలా, ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొన్నప్పుడు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ప్రతి దుకాణం ఎదుట ఎమ్మార్పీ ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ వానాకాలంలో జిల్లాలో 5,24,551 ఎకరాల్లో వరిసాగు చేయనున్నట్టు అంచనా వేశామన్నారు. 5.47లక్షల ఎకరాల్లో పత్తిసాగు, 3వేల ఎకరాల్లో కందులు సాగవుతాయన్నారు. ప్రస్తుతం సీజన్‌లో రైతుల అవసరాన్ని బట్టి ఎరువులను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతులు బయో మందులను వాడకుండా ఉంటేనే మంచిదన్నారు. ముఖ్యంగా ఆయకట్టు ప్రాంతంలో రైతులు హైబ్రిడ్ వరి వంగడాలైన సన్నరకం వరి విత్తనాలను కొనుగోలు చేసే ముందు ఆ విత్తనం ఎక్కడ తయారైంది, విత్తనాల సంచిపై బార్‌కోడ్ అన్ని సరిగా ఉంటేనే కొనుగోలు చేయాలని సూచించారు. దుకాణదారుడి నుంచి బిల్లులు అడిగి తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్, ఏఓలు రుషేంద్రమణి, శివరామ్‌కుమార్, కిశోర్, సరిత పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి

మాడ్గులపల్లి : రైతులు వానాకాలం సీజన్‌లో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ శివరాంప్రసాద్, పల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు శాస్త్రీయ పద్ధతులు అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

మిర్యాలగూడ : రైతులు వ్యవసాయంలో నూతన శాస్త్రీయ పద్ధతులను అలవర్చుకొని అధిక దిగుబడి సాధించాలని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు కోరారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి, కొత్తపేట గ్రామాల్లో రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొని మాట్లాడారు. వానాకాలం సీజన్‌లో అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. నేరుగా విత్తే వరిసాగుతో లాభాలు ఉంటాయన్నారు. రైతులు ఒకే పంటపై ఆధార పడకుండా పట్టు పరిశ్రమపై, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం వంటి వాటిపై కూడా మొగ్గు చూపాలన్నారు. కార్యక్రమంలో టి.మాధురి, రామకృష్ణ, బి.నిర్మల, యామిని, రమేష్, హిమబిందు, సైదులు, నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, వెంకటయ్య, మహబూబ్‌అలీ, ఎల్లయ్య, రంగయ్య, పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో న్యాయవాదుల ఆందోళన



కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

మిర్యాలగూడ టౌన్ : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది బాణోతు ప్రతాప్‌పై దాయాదుల భూమి వివాదంలో దాడి చేసి గాయపరిచినందుకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతిరెడ్డి మాట్లాడారు. దాయాదుల భూమి వివాదంలో న్యాయవాదిపై దాడి చేయడంతో పాటు గాయపరిచారని, కోర్టు లీలీ ఇంజక్షన్ అర్డర్ ప్రతాప్ తీసుకున్నప్పటికి దాడి చేయడం సరైంది కాదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేసి వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుంకి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పద్మయ్య, కోశాధికారి సాయికుమార్, న్యాయవాదులు కొంక వెంకన్న, ఇబ్రహీం, బాలునాయక్, మేక కుమార్‌రెడ్డి, పుల్లారెడ్డి, ప్రసాద్, అలుగుబెల్లి స్వరాజ్యం, సుష్మిత, సైదులు, ఓలేటి రామచంద్రుడు, కిరణ్, మహేష్, రమణ, జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

పీహెచ్‌సీ భవనం.. ప్రారంభానికి సిద్ధం



నిడమనూరులో నూతన పీహెచ్‌సీ భవనం

నిడమనూరు : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నూతన భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 31న పీహెచ్‌సీ భవనాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. రూ.1.54కోట్లతో నిర్మించిన భవనంలో విశాలమైన ఓపీ హాలు, డాక్టర్లకు ప్రత్యేకమైన గదులు, స్టోర్ రూం, ప్రసవాలు, కుటుంబ నియంత్రణ సర్జరీలకు వీలుగా మినీ ఆపరేషన్ గది, ల్యాబ్ గదులు విశాలంగా నిర్మించారు. కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో 24 గంటల వైద్య సేవలందుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా ఆరోగ్యకేంద్రంలో రంగులు, ఆస్పత్రి ప్రాంగణంలో పనులు చేపడుతున్నారు. రెండున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం పైకప్పు పెచ్చులూడి వర్షపు నీటి లీకేజీతో భవనం పైకప్పు శిథిలావస్థకు చేరింది. దీంతో ఇటీవల మందుల స్టోర్ రూంలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో తాత్కాలికంగా ఎదురుగా ఉన్న బాలికల వసతిగృహంలో వైద్యసేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించనున్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులైన శానిటేషన్, వాటర్, ఎలక్ట్రికల్ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని కోరుతూ గురువారం బీజేపీ రాష్ట్ర ధార్మిక సెల్ కోకన్వీనర్ చిలుకూరి శ్యాం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు సరిగా రాకపోవడంతో కుటుంబ భారంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ మాట్లాడుతూ.. వారి వేతనాలను ట్రెజరర్‌కు పంపించామని, త్వరలోనే వారికి వేతనాలు అందజేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుతుబొద్దిన్ అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలుకు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు దోపిడీని నివారించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను త్వరగా నిర్మించి ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో కీర్తి, అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శ్రీసీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి ఆలయ 20వ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం స్వామివార్లకు అభిషేకం, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, బొడిగె శంకర్‌గౌడ్, బూడిద వెంకటయ్య, బూడిద మల్లేష్, ధనుంజయ, బోడ యాదగిరి, రాంబాబు, పరమేష్, ఆలయ పూజారులు పాల గణపతిశర్మ, సదాశివశర్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం అందించాలి

మాడ్గులపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం అందించాలని ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని కుక్కడం గ్రామంలో గ్రామ సంఘం–2లో చైతన్య సమభావన సంఘం సభ్యురాలు కొండేటి పద్మ ఆధ్వర్యంలో చేస్తున్న యూనిఫాం కుట్టు పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట వీఓఏలు ఉన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి

వేములపల్లి : మండలంలోని సల్కునూరు– మంగాపురం రోడ్డు అధ్వానంగా ఉందని వెంటనే బీటీ వేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని మంగాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సల్కునూరు, మంగాపురం గ్రామాల మధ్య ఉన్న రోడ్డు నిర్మాణానికి గతంలో నిధులు మంజూరైనా పనులను పూర్తి చేయలేదని, వెంటనే పనులను పూర్తి చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యం, మున్నయ్య, యాదయ్య, రంగయ్య పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బాలునాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి : నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ఆరు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న తనకు, ప్రభుత్వానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులను కోరారు. అదే విధంగా మండలాల్లోని రోడ్లు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, వ్యవసాయం మెరుగుపరచడమే తన ప్రాథమిక లక్ష్యమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ వ్యతిరేక శక్తులు కొందరు పార్టీ ప్రతిష్టను దిగజార్చి పార్టీని చీల్చేందుకు కుట్రలు చేస్తున్నారని, అదృష్ట శక్తుల కుట్రలు తిప్పి కొట్టేవిధంగా మన తదుపరి కార్యాచరణ ఉండాలని ఆయన కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఎమ్మెల్యేకు వినతి

దేవరకొండ : జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణానికి చెందిన పలువురు జర్నలిస్టులు గురువారం ఎమ్మెల్యే బాలునాయక్‌కు స్థానికంగా వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సమయపాలన పాటించని వైద్యులపై ఓ పత్రికలో కథనం రాసిన విలేకరిపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కరుణాకర్, ఆంజనేయులు, మణి, యాదగిరి, ఫయాజ్, విష్ణు, రమేష్, అంజన్ ఉన్నారు.

పారదర్శకంగానే లబ్ధిదారులను ఎంపిక చేస్తాం



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి పారదర్శకంగానే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్, లబ్ధిదారుల ఎంపిక కమిటీ కన్వీనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ చాంబర్స్‌లో జరిగిన లబ్ధిదారుల ఎంపిక కమిటీ బ్యాంకర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకానికి మున్సిపాలిటీలోని 48వార్డుల నుంచి 5097 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారని, కలెక్టర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో స్కీం ప్రత్యేక అధికారిణి బి.కవిత, మున్సిపల్ డీఈఈ వెంకన్న, మెప్మా టీఎంసీ పాతేపాక బక్కయ్య, సీఓ వెంకటేశ్వర్లు, డీఈఓ సతీష్, వివిధ బ్యాంకు అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

మున్సిపాలిటీలో రెండు రెస్క్యూ టీంలు ఏర్పాటు

మున్సిపాలిటీలో వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే ముంపు ప్రాంతాలను గుర్తించి వన్‌టౌన్, టూటౌన్ పరిధిలో రెండు రెస్క్యూ టీంలను ఏర్పాటు చేసినట్లు, ఆ టీంలు 24గంటలు అందుబాటులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. గురువారం పట్టణంలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాల సీజన్‌లో రెస్క్యూ టీంలకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి అప్రమత్తం అయ్యే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అదే విధంగా వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రెండు ప్రధాన నాలల్లో పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీ మొత్తంలో 14మంది జవాన్లు, 28మంది వార్డు ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. ఏదైనా సమాచారం ఉంటే రెస్క్యూటీం ఇన్‌చార్జ్ కిరణ్ 9581263464, ఎస్.వెంకటరమణ 9666290488 నంబర్లతో పాటు ఆయా వార్డు ఆఫీసర్ల ఫోన్‌లు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. సమావేశంలో టీపీఎస్ అంజయ్య తదితరులున్నారు.

అసమానతలు లేని వ్యవస్థ సీపీఐతోనే సాధ్యం



మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

కొండమల్లేపల్లి : సమాజంలో అసమానతలు, దోపిడీ లేని వ్యవస్థ సీపీఐతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెన్నమనేనిపల్లిలో నిర్వహించిన పార్టీ మండల 4వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి ధనికులు మరింత ధనికులుగా, పేదవారు మరింత పేదవారుగా ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం పెరిగిందన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. మహాసభలో పార్టీ నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, పెరికేటి శేఖరాచారి, నూనె రామస్వామి, ఆంజనేయులు, శ్రీనివాస్, సోమ్లానాయక్, సత్యనారాయణ, వీరస్వామి, ధర్మయ్య, చరణ్‌రెడ్డి, వెంకటయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టులో కంది, పెసర సాగుచేయాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ

నిడమనూరు : భూసారం పెంచేందుకు సాగర్ ఆయకట్టు రైతులు కంది, పెసర పంటలను సాగుచేయాలని ఏఈఓ విజయచంద్ర సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులతో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయకట్టులో సాగునీటి విడుదల జాప్యమైన కంది, పెసర్ల సాగుతో రైతులు లబ్ధి పొందవచ్చన్నారు. నీటి విడుదలతో పెసర సాగు, పచ్చిరొట్టగా మారుతుందన్నారు. నీటి వనరులు ఉన్న రైతులు పచ్చిరొట్టకోసం జీలుగ, జనుము చల్లాలని ఆయన సూచించారు. పెసర, కంది సాగుతో మరోవైపు పంట మార్పిడి కూడా చేసినట్టవుతుందన్నారు. ఈ ఏడాది వాతావరణం, ముందుగా వస్తున్న వర్షాలతో పెసర సాగుకు అనుకూలంగా ఉందన్నారు. కంది విత్తనాలు కావాల్సిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదిస్తే కందులు మహబూబ్‌నగర్ కంది పరిశోధన కేంద్రం నుంచి, పెసర్లు ఖమ్మం పరిశోధన కేంద్రం నుంచి అందిస్తామని ఏఈఓ తెలిపారు. ఆయకట్టులో వరుసగా వరిసాగు చేయడంతో భూమిలో సారం పోయి, సౌడు భూములుగా మారుతున్నాయన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమానికి రైతులు తప్పనిసరిగా హాజరుకావాలని, నేరుగా రైతులు తమతమ సమస్యలు చెప్పి పరిష్కారం పొందవచ్చన్నారు. పంట మార్పిడిపై రైతులు మొగ్గు చూపాలన్నారు. సదస్సులో అభ్యుదయ రైతులు మేడా ఇంద్రారెడ్డి, నల్లబోతు కోటేశ్వర్‌రావు, శివప్రసాద్, ఉన్నం శ్రీనివాసరావు, కోతి వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కులగణన సమాచారాన్ని సేకరించాలి

మిర్యాలగూడ టౌన్ : శాస్త్రీయ పద్ధతిలోనే కులగణనను సేకరించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం స్థానిక బీసీ భవనంలో ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రభుత్వ అంచనా ప్రకారం 3వేల కులాలు, 2500 ఉపకులాలు ఉన్నాయన్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించాలన్నారు. బడుగు, బలహీన వర్గాల వర్గాల అభ్యున్నతికి ఈ కులగణన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆయన వెంట బీసీ సంఘం నేతలు మురళీయాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు, చిలకరాజు శ్రీను, సింహాద్రి, దుర్గయ్య తదితరులున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్ట్

నాగార్జునసాగర్ : నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు అమలు చేస్తామని ఎస్ఐ సంపత్ హెచ్చరించారు. గురువారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హైలాన్‌కాలనీలో గల ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు కురుస్తుండడంతో రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా విత్తనాలకు సంబంధించిన స్టాక్‌ను, రికార్డులను పరిశీలించారు. రైతులు సైతం గ్రామాలు, తండాలలో నకిలీ విత్తనాలు విక్రయించడానికి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్‌లో ఉన్న గిరిజన సంక్షేమ హాస్టళ్ల డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన ఆయా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న వసతిగృహాల డైట్ బిల్లులను విడుదల చేయకపోవడంతో అప్పులు పెరిగి ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. అనేక మంది వసతిగృహాల అధికారులు కుటుంబ సభ్యులపై ఉన్న బంగారాన్ని తాకట్టుపెట్టి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని అన్నారు. మెస్ బిల్లులు విడుదల కాకపోవడంతో బ్యాంకుల్లో డబ్బులు కట్టలేక బంగారం వేలం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్, మాల మహానాడు జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వర్‌రావు, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇస్లావత్ సైదానాయక్, ఎమ్మెస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్, ఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్, నీలకంఠనాయక్ తదితరులున్నారు.